నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 11, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆల యంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామ లింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యా రాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# గుది బండలా మారిన గ్యాస్ ఏజెన్సీలు...?

## - వినియోగదారుల పై అదనపు భారం మోపుతున్న గ్యాస్ నిర్వాహకులు - అధిక వసూళ్ళలపై మండి పడుతున్న వినియోగదారులు







మునుగోడు, మేజర్‌న్యూస్ : వంట గ్యాస్ వినియోగదారులపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ముక్కుపిండి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మునుగోడు మండలంలోని హెచ్.పి, ఇండెన్ గ్యాస్ వినియోగదారులు నుంచి విమర్శలు వస్తున్నాయి. వంట గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వం నిర్ణయించిన ప్రస్తుత రేట్ ఒక సిలెండర్ ధర రూ.924 ఉండగా రూ.980 నుంచి రూ.990 వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు మండిపడుతున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన హెచ్.పి, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలు మునుగోడు మండలానికి వారంలో రెండు, మూడు సార్లు వచ్చి వినియోగదారులుకు అందిస్తున్నారు.కానీ ఇదే అదునుగా భావించిన గ్యాస్ ఏజెన్సీలు ఒక సిలిండర్ మీద అదనంగా రూ.60 నుంచి రూ.70 వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా డెలివరీలో కూడా ఆలస్యం చేస్తూన్నారని వినియోగ దారులు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. డెలివరీ సిబ్బంది సిలిండర్ ధరకు అదనంగా రూ.60 నుంచి 70 రూపాయలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. ఇదేమిటని వినియోగ దారులు అడిగితే మాకు జీతాలు లేవు మా ఏజెన్సీలు వసూలు చేసుకోమన్నట్లు చెప్పడం గమనార్హం. వినియోగదారులు అదనపు చార్జీలు చెల్లించడాన్ని తిరస్కరిస్తే, సిలిండర్‌ను తిరిగి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వినియోగదారులకు ఎవరికి చెప్పుకోవాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం**

వినియోగదారుల ఫిర్యాదులు ఉన్నా, సంబంధిత అధికారుల వైఖరి నిర్లక్ష్యంగా మారడం పరిపాటిగా మారింది. జిల్లా కేంద్రం నుంచి 30 కిలోమీటరు పరిది లోపు వరకు అదనంగా రూ.10 వసూలు చేసుకునే వెసులుబాటు ఉన్నదని అలాగే 30 కిలోమీటరులు దాటితే రూ.15 తీసుకునే వీలుంది. కానీ చట్టపరమైన హక్కులు తెలియని ప్రజలు బహుళమందికి గ్యాస్ సబ్సిడీ, నిర్ణీత ధరలు, అదనపు ఛార్జీలు తప్పనిసరి కాదన్న విషయాలపై అవగాహన లేకపోవడం విలుపోలేదు. ఈ కారణంగా ఏజెన్సీలు తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**అధికారుల సూచనలు**

లీగల్ మెట్రాలజీ శాఖ వెల్లడించిన ప్రకారం, గ్యాస్ సిలిండర్‌కు అధిక ధరలు వసూలు చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలి. టోల్ ఫ్రీ నంబర్ 1860-425-3333 లేదా 9490165619 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.ఇకనైనా జిల్లా, మండల అధికారులు స్పందించి ఒక సిలెండర్ పై వసూలు అదనపు భారాన్ని తగ్గించాలని వంట గ్యాస్ వినియోగదారులు వేడుకుంటున్నారు.

# లబ్ధిదారులతో భోజనం చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ ః సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు నిరపేదల కడుపు నింపేందకు తీసుకవచ్చిన సన్నబియ్యం పంపిణీ పథక ంలో భాగంగా గురువారం పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లే లబ్ధిదారులతో కలసి భోజనం చేయడం జరిగింది.

**ముస్సిపాలిటి పరిధిలోని అశోక్‌నగర్‌లో ...**

ముస్సిపాలిటి పరిధిలోని అశోక్‌నగర్‌లో సన్న బియ్యం లబ్ధిదారుల ఇండ్లలో నల్లగొండ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.ఏ సలీం, 39వ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చాంద్ సుల్తానీలు లబ్ధిదారులతో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, నాగమణి, నిజామొద్దిన్, రామనర్సమ్మ పాల్గొన్నారు.





## పైలాన్ కాలనీలో

# బస్తి దావఖాన ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి



**నల్గొండ జిల్లా బ్యూరో**

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను త్వరలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పైలాన్ కాలనిలో ఉన్న కమలానెహ్రూ ఆసుపత్రికి అనుసంధానంగా పైలాన్ కాలని బస్తీ దవఖాన పనిచేస్తుందని, ఈ దవఖాన పైలాన్ కాలనీ ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పైలాన్ కాలనీ మాదిరిగానే హాలియాలో సైతం బస్తీ దాఖానను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే అక్కడ బస్తి దవాఖాన ఏర్పాటు చేస్తామని, అంతేకాక నియోజకవర్గంలోని నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రి, ఇతర ఆసుపత్రుల ద్వారా వైద్య సౌకర్యాలను మెరుగుపరిచి నాగార్జునసాగర్ ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఆయా సబ్ సెంటర్ల పరిధిలో ఉన్న గృహస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఇల్లిళ్ళు తిరిగి వ్యాక్సినేషన్, ఇతర వైద్య సదుపాయాలను కల్పించే వారని, వారికి ఉన్న పనిభారాన్ని తగ్గించేందుకుగాను జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బస్తీ దవాఖాన సౌకర్యం మంజూరు చేసిందని, ఈ బస్తీ దవాఖాన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒక డాక్టర్, స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్‌లతో పనిచేస్తుందని, ఈ బస్తీ దవఖానలో టెస్టింగ్ ల్యాబ్‌తో పాటు, సిబిపి ప్యాతలాజికల్, బయోలాజికల్ పరీక్షల ల్యాబ్ ఉంటాయని, ఇక్కడ నిర్వహించే పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను రోగుల మొబైల్ కు నేరుగా మెసేజ్ ద్వారా పంపించే ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ బస్తీ దవాఖాన నాగార్జునసాగర్ ఆసుపత్రికి అనుసంధానంగా ఉంటుందన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనసూయమ్మకు జోహార్లు అర్పించిన కొలిశెట్టి యాదగిరిరావు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి తల్లి జూలకంటి అనసూయమ్మ అనారోగ్యంతో గురువారం ఉదయం మరణించడంతో వారి భౌతికకాయంపై పూలమాలవేసి జోహార్లు అర్పించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా బచ్చలకురీ స్వరాజ్యం, సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమపంగ నరసయ్య, తుమ్మల సతీష్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఖాదర్ గ్రామ శాఖ కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, మొగిలిచర్ల సీతా రాములు, నందిపాటి శేఖర్, గ్రామ శాఖ నాయకులు సోమపంగు గురవయ్య జూలకంటి కరుణాకర్ రెడ్డి, ఎలుగురి వెంకన్న, కోడి సత్యనారాయణ, ఉయ్యాల కొండయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ-పక్షం వారోత్సవాలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో కొండూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిడ్డకు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. 1000రోజులు అంటే కడుపులో ఉన్నప్పటి నుండి రెండేళ్లు నిండే వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మొదటి 1000 రోజుల్లో బిడ్డ బరువు ఎత్తు అత్యంత వేగంగా పెరుగుతారని, 80 శాతం మెదడు అభివృద్ధి ఈ వెయ్యి రోజుల్లోనే పూర్తవుతుందని ఆమె తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రోటీన్‌తో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే రోగనిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని వారికి వివరించారు. ఆకుకూరలు తరచుగా తీసుకోవాలని గర్భిణీగా ఉన్నప్పటినుండి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ, ప్రైమరీ స్కూల్ టీచర్ ఉమాదేవి గారు, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రాల ఆదరణ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గత నెలలో తమ విధులకు హాజరవ్వడానికి వెళుతున్న ఆరోగ్య మిత్ర సిబ్బంది యాదగిరిగుట్టకు చెందిన అనూజ గుర్తు తెలియని వాహనంతో యాక్సిడెంట్ గురైంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య మిత్రలు అందరు కలిసి లక్ష రూపాయలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అనూజ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన యూనియన్ గౌరవ అధ్యక్షులు భూపాల్, ఆరోగ్యశ్రీ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుమన్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు, భువనగిరి జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి కాటమయ్య, హైదరాబాద్ మిత్రులు జైపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం చేసేవారు ఈ నెంబర్కు ఫోన్ పే లేదా గూగుల్ పే చేయగలరు. 9014145102, కొలుకులపల్లి అనుజ నంబర్కు పంపించాలని వారు కోరారు.

# హరిత హారం చెట్లకు రక్షణ ఏది....?

### - నీడనిచ్చే పెద్ద పెద్ద కొమ్మలను కొట్టివేయడంపై విమర్శలు

### - చెక్ డ్యాంను మూసివేయడం వెనుక ఆంతర్యం ఏమిటి

### - మండల అభివృద్ధి అధికారికి పిర్యాదు





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ నిధులతో రోడ్ వెంట నాటిన హరిత హారం చెట్లను కోట్టి వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇట్టి చెట్లు పెరిగి పెద్దవిగా ఉండటం వలన రోడ్డు వెంట వెళ్ళే ప్రయాణిలకు చల్లని నీడను ఇస్తున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అట్టి చెట్లను కొట్టడం వలన గ్రామస్తుల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ఇట్టి విషయంపై గురువారం అదే గ్రామానికి చెందిన వ్యక్తులు మండల అభివృద్ధి అధికారికి పిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా నక్షలో ఉన్న చెక్ డ్యాం కల్వర్టును ఆక్రమించుకొని తన పొలంలో కలుపుకున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో పై నుంచి వచ్చే వరదకు అడ్డుగా వేయడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడతారని విమర్శిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి హరిత హారం చెట్లను కొట్టివేసిన, చెక్ డ్యాం మూసివేయిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### నకిలీ విత్తనాలు పట్ల అప్రమత్తంగా ఉండి

## నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

### - మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ

### - ధాన్యం కొనుగోలు కేంద్రమును పరిశీలించిన ఏ.ఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : నకిలీ విత్తనాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామములో వానాకాలం 2025కి పత్తి విత్తనాలు కొనేముందు తెలుసుకోవాల్సిన విషయాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోల్ గార్డ్-2 ప్యాకెట్, 901/- రూపాయలు మాత్రం చెల్లించాలన్నారు. విత్తనాలకి సంబంధించి బిల్ (రశీదు) తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. మీ గ్రామం లో కానీ, మీ మండలంలో కానీ, మీ జిల్లాలో కానీ అధీకృత (లైసెన్స్) విత్తన డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. పత్తి దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయే వరకు బిల్ (రశీదు) రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలని తెలిపారు. పక్క జిల్లా నుండి పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని ఫోన్‌లో సంప్రదించలన్నారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతం 17 లోపు వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, వెలుగు సీసీ శ్రీనివాసు రైతులు ఉన్నారు.

## ధర్మేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ప్రజా ప్రతినిధులు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని దాచారం గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మృతి



చెందడంతో బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు గురువారం ధర్మేందర్ రెడ్డి నివాసాన్ని సందర్శించి అతన్ని పరామర్శించారు. పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు, రేగటి మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### -సి.ఎచ్.మురళీ కృష్ణ, డిపో మేనేజర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చటానికి భువనగిరి బస్ స్టేషన్ నందు శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి.ఎచ్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్‌లో చలివేంద్రంను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్యాత్మిక కన్వీనర్ సోమ సీతా రాములు, భువనగిరి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి, రచమల్ల వినోద్, ప్రవీణ్ గౌడ్, రాంచందర్, పెంట బాలరాజు,సోమ సరస్వతి, రాచమల్ల భాగ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గురువారం మజ్జిగ దాత నల్ల మాధురి దిలీప్ దంపతులు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుంది

## రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే

## రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర

## తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రెండు నియోజకవర్గాల సమన్వయకర్తగా కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముత్తినేని వీరయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని ముఖ్యంగా మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తిరిగి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అరాచకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, మదర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, బాబా, లక్ష్మీనారాయణ, నిరంజన్, సైదిబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టపై కంపచెట్లను తొలగిస్తాం

## మున్సిపల్ కమిషనర్ రమాదేవి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించి ఉదయాన్నే వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. గురువారం చెరువు కట్టపై కంప చెట్లు మొలిచి ఇబ్బందిగా మారడంతో ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావులు కమిషనర్ రమాదేవి దృష్టికి తీసుకువెళ్లడంతో గురువార కమిషనర్ వారితోవెళ్లి పరిశీలించారు. కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు విద్యార్థులకు ఉదయంనే పాఠశాల ప్రారంభిస్తున్నందున వ్యాయామం చేసేందుకు ఎక్కడ కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాయామం చేసే వారికి కోదాడ చెరువు కట్ట ఎంతో ఆహ్లాద భరితంగా ఉంటుందని ఉదయాన్నే సూర్యరష్మి తో పాటు చెరువు అందాలకు వాకింగ్, సైక్లింగ్ చేసే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రమాదేవి వీలైనంత తొందరగా మున్సిపల్ సిబ్బందితో పిచ్చి చెట్లు, కంపచెట్లను తొలగించి చెరువు కట్టను శుభ్రం చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. పిల్లి సైదులు 60,000, అనుముల చిన్న ముసలయ్య 20,000, రుద్రాక్షి వెంకటమ్మ 60,000, ఈగల సౌజన్య 27,000, రేఖ ధనలక్ష్మి 27,000 ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అనారోగ్య రీత్యా హాస్పిటల్ లో జరిగిన చికిత్సలకు పేదలకు ఆర్థికంగా ఆదుకుంటూ నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ మన గ్రామంలోని ప్రతి ఒక్క పేదవారికి పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి అక్బర్ ఖాన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాపల పెద వెంకన్న, రాములు నాదెండ్ల అంజి లింగాల ప్రభాకర్ పాల్గొనడం జరిగినది.

# శీలం పెంటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





నూతనకల్, మేజర్ న్యూస్ : శీలం పెంటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం పెంటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య గౌడ్, నాయకులు ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, కొలిచెల్మ లింగయ్య, లింగాల సత్తయ్య, నారగాని యాకస్వామి, జలగం సీతారాములు, అవిలయ్య, లింగాల సతీష్, శీలం మధు, జలగం గౌతం, మహేష్, దేవరకొండ సాయి, లింగాల మల్లేష్, పాషా, మధు, వినోద్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో 13న ఉచిత కంటి వైద్య శిబిరం

కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల బాయ్స్ హైస్కూల్ నందు నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ కుటుంబ సభ్యులు హెల్త్ కార్డుతో వచ్చినట్లయితే హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు జరిపి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హైదరాబాద్‌లో అదే రోజు చికిత్స చేయించి ఉచితంగా వాహనం ద్వారా స్వస్థలాలకు పంపించడం జరుగుతుందని,ఇట్టి అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బృందావన్ కాలువ సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పాటిమట్ల గ్రామంలో బృందావన్ కాలువ సర్వే చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని సర్వేను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చల్ల స్వామి, లక్ష్మి తదితరులు మాట్లాడుతూ కోట్లు విలువ చేసే భూమిలో నుండి బృందావన కాలువను తీయడం సరైనది కాదని, గతంలో కూడా ఇలాగే సర్వే నిర్వహిస్తే గ్రామస్తులకు అన్యాయం జరుగుతుందని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకులు అండ దండలతో మళ్లీ సర్వే నిర్వహిస్తున్నారని మాకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారమే మేము సర్వే నిర్వహిస్తున్నామని, ఇది ప్రారంభం మాత్రమే అని రైతులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలి





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ ఉదయ అన్నారు గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు గర్భిణీలు రెండు సంవత్సరాల వరకు ప్రభుత్వం అందించే పౌష్టికారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏసిడిపిఓ సరళ సూపర్వైజర్లు సువర్ణ ప్రమీల మెడికల్ అధికారి భవాని చక్రవర్తి సైదులు యాదయ్య అంగన్వాడి టీచర్లు సురేఖ మంగమ్మ సోని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుర్చీల బహుకరణ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల అవసరాల కోసం 15 ప్లాస్టిక్ కుర్చీలను గురువారం అందచేశారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిన్నని ప్రవీణ్, వీరమల్ల సైదులు, బానోతు నాగులు, నెమ్మాది వెంకన్న, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, కృష్ణ, అర్జున్, కృష్ణవేణి, పరంజ్యోతి,విజయలక్ష్మీ పాల్గొనారు.

సూర్య
www.suryaa.com



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం





చండూరు, మేజర్‌న్యూస్ : మండల రైతు సోదరులకు తెలియచేయునది ఏమనగా రైతు సేవా సహకార సంఘం చండూరు ఆద్వర్యంలో మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 1.పి.పి. సి చండూరు -దొడ్డు రకం(అంగడిపేట) 2.పి.పి.సి కొండాపురం -దొడ్డురకం 3.పి.పి.సి తెరటుపల్లి - దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు ఆర్డీవో శ్రీదేవి, గౌరవ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు, డి.సి.సి.బి కోడి సుష్మా వెంకన్నలచే ప్రారంభోత్సవం చేయనైనది. కావున రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్-ఏకు 2320/-, గ్రేడ్-బికు 2300/- రూపాయలు, కావున మండల కేంద్రంలోని రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దు ప్రభ్యుత్వం తెలిపిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందగలరు. అలానే రైతులు వడ్లను కేంద్రానికి తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం, భూమి పాసుపుస్తకాలు ఒకే రైతువి కేంద్రంలో సమర్పించగలరు తేమ 17% లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు అలాగే రైతులు తమ ఆధార్ కార్డు కి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలి అదే విందంగా రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదో లేదో అని తమ ఏఇఓ దగ్గర సరిచూసుకోగలరు ఇట్టి అవకాశాన్ని మండల రైతు సోదరులు సద్వినియోగం చేసుకోగలరని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో మాధవ రెడ్డి (గట్టుప్పల) ఎమ్మార్వో దశరథ, రాములు, ఏఇ రేవతి, చంద్రిక, ఏఇఓ శోభ, రాకేష్, సంఘ డైరెక్టర్లు కట్ట భిక్షం, బోడ ఆంజనేయులు, డోలె నర్సాజీ, అచ్చిన శ్రీనివాసులు, చెరుపల్లి ఆంజనేయులు, సంఘ సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి సిబ్బంది రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఇన్చార్జి తహశీల్దార్ ఉపేందర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, ఎఓ కీర్తి, మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత, ఎఈఓ వేణు, రైతు సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, సీఈఓ నర్సింహ, హమాలీ సంఘం అధ్యక్షుడు వెండి యాదగిరి, మాజీ రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, రైతులు యాస మాధవి, కొసన ఉప్పలయ్య, బరిగెల నారాయణ, కొంపెల్లి శ్రీరాములు, ముక్కముల దొనకొండ, బద్ధం లక్ష్మారెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

**దత్తప్పగూడెంలో....**

మండలంలోని దత్తప్పగూడెంలో నాగార్జున రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ మోత్కూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సంఘ అధ్యక్షులు పేలపూడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడిసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, రైతులు వల్లపు వెంకన్న, వల్లపు సత్తయ్య, అంజిరెడ్డి,ఎలుగు గంగమల్లు, సంఘ కార్యదర్శి వరలక్ష్మి, సిబ్బంది పి నరహరి, ఎస్.కె యాకూబ్, ఎస్.సందీప్ పాల్గొన్నారు.



**నూతనకల్ :** రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి







ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పిఎసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, సోమ్లా తండాలో ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ఆరబెట్టిన తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ సీఈవో సమ్మెట వెంకన్న, ఎఫ్‌పిఓ సిఈఓ చంద్రశేఖర్, వజీర్, భవ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల నాగమల్లు, బాణాల సుదర్శన్ రెడ్డి, పంతం వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు మహేష్ రెడ్డి, చిత్తలూరి నారాయణ, గుగులోతు రాజు నాయక్, గుగులోతు రమేష్, కార్తీక్, లింగేష్, ఉప్పుల లింగరాజు, మస్కాపురం ప్రవీణ్, ములకలపల్లి గణేష్, బొల్క సందీప్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** రైతులు వరి పంట అమ్మకాలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు అన్నారు. గురువారం శివన్నగూడ, కుదబక్షపల్లి గ్రామాలలో శివన్నగూడ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలం నరసింహ ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరను పొందాలని వారు సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతన్నలను ఆదుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని వారు తెలిపారు. వడ్లను పూర్తిగా ఆరబెట్టుకున్న తర్వాత కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మకాలు జరపాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, తాసిల్దార్ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, శివన్నగూడ దేవస్థాన కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, మండల వ్యవసాయ అధికారి సాహస్, మాజీ చైర్మన్ అనిల్ రెడ్డి, మేతరి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, వెనమల్ల నరసింహ, పాక్స్ డైరెక్టర్ బాయికాడి ఏడుకొండలు గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి సుజాత, రాధిక, స్వాతి, మాతంగి నవీన్, మేతరి శంకర్, మధు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**దామరచర్ల :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పలువురు కాంగ్రెస్ నాయకులు



కోరారు. గురువారం మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన దాన్యానికి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వం సూచించిన ప్రకారం మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో మట్టారెడ్డి, ధీరావత్ నందిని, రవితేజ, పరిగి రాంబాబు, నాగునాయక్, పాపయ్య, సురేష్, సైదులు, పుల్లారెడ్డి, ప్రభాకర్, భారతి, సరస్వతీ, ఉమా, మంగ, రమణ, ఏఈవో సైదులు నాయక్,గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి స్వప్న, పంచాయతీ కార్యదర్శి శారద, శంకర్, ఏపిఎం దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ఐకెపి



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసీల్దార్ శేషగిరిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోని మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధర 2320, బి గ్రేడ్ ధర 2300, సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగచారి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిసిలు యాదయ్య, ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, మండల సమైక్య అధ్యక్షురాలు అల్లే కల్పన, కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి 30 లక్షల విరాళం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంబోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీదర్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులతో కలసి పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా తన వంతు సహాయముగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి 30లక్షల రూపాయలు విరాళంను అందించినారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మేడబోయిన శివేషా

మునుగోడు, మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మేడబోయిన శివేషా సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మునుగోడు-2 అంగన్వాడి సెంటర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షంలో బాగాంగా పరిశుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువులకు ఇన్ఫెక్షన్లు గురించి వివరించారు. పరిశుభ్రతపై తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, సిహెచ్ లక్ష్మి, ఎం.కవిత, ఆశ వర్కర్, అంగన్వాడి ఆయా పద్మ పాల్గొన్నారు.

# పెంచిన ధరలు తగ్గించాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : పెంచిన గ్యాస్, డీజల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తాళ్ల వెల్లంల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ సుంకం 2 రూపాయలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పేదలపై అధిక ధరల భారాన్ని మోపి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పనిచేస్తుందని విమర్శించారు. ధరలు పెరగడం అంటే వ్యవసాయ అనుబంధ ఆహార వస్తువుల ధరలు పెరగడానికి దారితీస్తుందని తెలిపారు గ్రామీణ పేదలు చేసే పనులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ వస్తుంటే పట్టించుకోని సర్కారు ధరలను పెంచి వారిని మరింత పేదలుగా మారుస్తున్నారని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, చిట్యాల మండల సహాయ కార్యదర్శి నకిరేకంటి రాములు, సంఘం నాయకులు ఎల్లయ్య, పద్మ, అంజమ్మ, శారద, సంతోష, నాగలక్ష్మి, కవిత, లిఖిత, రమణ, అరుణ, పూలమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి కూలీల గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా బత్తుల పద్మ, ఉపాధ్యక్షులుగా జనగాం శారద, కార్యదర్శిగా పగడోజు నాగలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గోపగోని కవిత 11 మంది సభ్యుల తోటి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

***నల్గొండ టౌన్ :*** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే



ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం దగ్గర ప్లే కార్డులతో గ్యాస్ సిలిండర్ పక్కనపెట్టి కట్టెల పొయ్యి పై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికే సామాన్యులకు ఉపాధి అవకాశాలు లేక వస్తున్న కొద్దిపాటి వేతనాలు ఏమాత్రం సరిపోక పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను భరించలేని ఈ పరిస్థితుల్లో గ్యాస్ కు 50 రూపాయలు పెంచి పేదలపై భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేటు శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తూ పేదలపై భారాలు మోపడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను, గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరితో కలిపి ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యం.డి.సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి మండల కార్యదర్శి నలపరాజు సైదులు సీపీఎం నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు, గాదె నరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్, పాలాది కార్తీక్ సలివోజు సైదాచారి, భూతం అరుణ తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం వంట గ్యాస్‌పై పెంచిన 50 రూపాయలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయల ధర పెంచడాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించిన మహిళల నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న సబ్సిడీ సరిగా ఇవ్వనందున ఇప్పటికే బాధపడుతున్న గ్యాస్ వినియోగదారులపై బిజెపి మోడీ ప్రభుత్వం 50 రూపాయలను పెంచడం వలన మరింత భారం పడ్డట్టు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని



రాములుగౌడ్, గ్రంధాలయ మాజీ చైర్మెన్ గోపగాని రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు బర్ల సోమన్న, నాయకులు తెడ్డు హరిబాబు, దూదిగాని లింగయ్య, నాలి మురళి, తాళ్లపల్లి యాకయ్య, సమ్మడ పాష, చిట్టి సాలయ్య, నగేష్, మహిళలు పాల్గొన్నారు.

# మార్కులు వద్దు... గ్రేడింగ్ ముద్దు

## - బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జలందర్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానంలో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓకు మెమోరెండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్‌కు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది, విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం, గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు. ఒకే జీపీఏ గా చూపించే వారిని ఇప్పుడు మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు. రాష్ట్రంలో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్, బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 5వ బూతులో భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవమును పురస్కరించుకొని బూత్‌అధ్యక్షుడు మధు శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ చలో -బస్తి చలో కార్యక్రమంలో భాగంగా సాయినగర్ కాలనీ వాసులను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా



సాయిబాబా దేవాలయ పరిసరాల్లో శుభ్రపరచారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య. ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ చేకూరు మల్లేశం, అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, మహిళా నాయకురాలు మరాఠి విజయలక్ష్మి, మధు సోమేశ్వరి, ఏషబోయిన రమణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము, పట్టణ నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, బీసు మధు, టంగుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో

# శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహా రతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# అవార్డు గ్రహీత స్వప్నకు సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరీ శ్రీధర్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు ఆధ్వర్యంలో మన కోదాడ నివాసి భగవద్గీత గోల్డ్ మెడల్ సాధించిన కనుమర్లపూడి స్వప్నని గురువారం ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డోగుపర్తి హైమావతి కొండూరు మాధవి, ఓరుగంటి స్వాతి, అన్నం లావణ్య, వంగవీటి సత్యవతి, బ్రాహ్మణపల్లి భార్గవి, దివ్వెల సుప్రియ, బీసా ప్రశాంతి పాల్గొన్నారు.

# దేశానికే రోల్ మోడల్ 100 పడకల ఆసుపత్రి

మంగళగిరిః మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం :** ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరవు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరవు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృాఎద్ధికి రూ. 52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్ లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్ :** యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృాఎద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృాఎష్టికి తీసుకెళ్లారు.

# ముఖ్యమంత్రి రాకకోసం ఎదురుచూస్తున్న ప్రజలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నారని రాష్ట్ర గృాఎహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక మార్కెట్ యార్డ్ లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11 వ తేదీ ఉదయం 10. 30 ని.లకు అగిరిపల్లి విచ్చేస్తారని, ముందుగా కులవృాఎత్తుల వారిని వారి పనిస్థలంలో కలిసి వారి పరిస్తితుతులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మేలు చేసే కార్యక్రమాలు తెలియజేస్తారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో



పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, రిజర్వాయర్ల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడం, లక్ష్మి వ్యాగ్రేశ్వర స్వామి దేవాలయ అభివృాఎద్ధి, తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృాఎషిచేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.

బిసి ల సంక్షేమానికి బడ్జెట్ లో 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయింపు: మంత్రి పార్థసారథి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రస్తుత బడ్జెట్లో బిసి ల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామనని, వడ్డెరలకు క్వారీల కేటాయింపులో 10 శాతం కేటాయింపు, గీత కార్మిక కుటుంబాలకు మద్యం షావుల కేటాయింపులో 10 శాతం కేటాయించామన్నారు. బిసి భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కేవలం సంక్షేమమే కాక అభివృాఎద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, పేదలకు మంచి భవిష్యత్తు అందించేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించేలా, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమాజంలో 70 నుండి 80 శాతానికి పైగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

జన్మభూమి స్ఫూర్తితో పీ4 కార్యక్రమం:మన రాష్ట్రానికి చెందిన వారు విదేశాలలో అత్యంత ధనికులుగా ఉన్నత స్థాయిలో ఉన్నవారిని వారి జన్మించిన గ్రామంలో నిరుపేదల కుటుంబాలను దత్తత తీసుకుని, వారిని అభివృాఎద్ధి దిశగా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా చేసే కార్యక్రమమే పి 4 కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాలలోని భారతీయ ధనికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వారు దత్తత తీసుకునే కుటుంబంలోని పిల్లలు ఆర్థిక కారణాలతో విద్యను కొనసాగించలేకపోతే, వారిని విద్యను కొనసాగించేలా సహాయం చేస్తారన్నారు. అంతేకాక వారి కుటుంబంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కూడా సహకరిస్తారన్నారు. అర్హులైన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవాడికి పక్క గృాఎహాన్ని అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం పేదల గృాఎహ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2. 50 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ ను కేవలం 1. 80 లక్షల రూపాయలు మాత్రమే అందించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం బిసిలు, ఎస్సి లకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు 75 వేల రూపాయలు అంది స్తున్నదని,ఇందూసకోసం 3 వేల 500 కోట్ల రూపాయలు అదనవు భారాన్ని భరిస్తున్నదన్నారు. అంతేకాక బిసి ల రక్షణ చట్టం రూపొందించే దిశగా ప్రభుత్వం కృాఎషి చేస్తున్నదన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు అందించే పారితోషికాన్ని 15 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామన్నారు. అదేవిధంగా చేపల వేట విరామ సమయంలో మత్స్యకారులకు 10 వేల రూపాయలు అందిస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు.

### వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# టీడీపీ కార్యకర్తపై కేసు

- మహిళల మీద ఎవరూ విమర్శలు చేసినా కఠిన చర్యలు తప్పవు
- టీడీపీ ఆఫీస్ హెచ్చరిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ సీఎం జగన్ సతీమణి చేసిన టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్పై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశించింది. సామాజిక మాధ్యమాల్లో జగన్ సతీమణి భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన కిరణ్ తీరు పట్ల తెలుగుదేశం అధిష్టానం తీవ్ర అగ్రహం వ్యక్తం చేసింది. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన తెలుగుదేశం కిరణ్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అతనిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను అదేశించింది. కేసు నమోదు దీంతో గుంటూరు అరండల్ పేట పోలీసులు కిరణ్పై కేసు నమోదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో కిరణ్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో చేబ్రోలు కిరణ్ మరో వీడియో విడుదల చేశారు. క్షణికావేశంలో జగన్ సతీమణి భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేశానని, మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యల పట్ల తను క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ మాత్రం ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకూడదని ఉద్దేశంతో కఠిన చర్యలు తీసుకుని అటు పార్టీ నేతలకు ఇటు సమజానికి బలమైన సందేశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

# మెగా డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తక్షణమే మెగా డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బిర్లా కాంపౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి హోదాలో మొదటి సంతకం పెట్టి మొదటికే డీఎస్సీ అభ్యర్థులని మోసం చేశారని ఆరోపించారు. పది నెలలు గడిచినా మొదటి సంతకాన్ని అమలు చేసే దిక్కు లేదని, ఇలాంటప్పుడు వారంలో మెగా డీఎస్సీ అని ముఖ్యమంత్రి, త్వరలోనే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికి పదిసార్లు ప్రకటనలు చేసి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని తెలిపారు. అందుకే ఈరోజు కర్నూలు జిల్లాలోని డీఎస్సీ అభ్యర్థులందరూ మోసం చేశారు మమ్మల్ని అంటూ వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలంటూ, జిల్లా మొత్తం అభ్యర్థులందరికీ ఒకే పేపర్ ఉండేలాగా పరీక్షలు నిర్వహించాలని, రోజుకో మాట చెప్పి నిరుద్యోగులను మోసం చేయొద్దని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగవలసి వచ్చిందని తెలిపారు. వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసినా పట్టించుకోకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్కడికి వెళితే అక్కడే ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ.. నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన నినాదాలు చేసినా కలెక్టర్ బయటికి రాకపోవడంతో నిరుద్యోగులంతా ఒకసారిగా గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూడో పట్టణ సీఐ కలగజేసుకొని డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ బయటికి పిలిచి వినతిపత్రం అందించారు.

# ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని ఇద్దరు మృతి



### ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి ప్రధాన కారణం..





కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బాబా సాయిగూడేం గ్రామం ఎన్ఎచ్ 565 రహదారిపై బుధవారం రాత్రి 8ః30గంటలకు, రాత్రి11 గంటలకు సమయాల్లో రెండు రోడ్డు ప్రమదాలు, ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబదించి కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాలీలా ఉన్నాయి. నిల్వనూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సింగం కొండల్ ట్రాక్టర్‌లో ధాన్యం బస్తాలతో నల్లగొండకు తరలించే క్రమంలో బాబాసాయిగూడేం సమీపంలో తన ట్రాక్టర్ ట్రాలీ కుడి వైపు ఉన్న టైర్ గాలి పోవడంతో అక్కడే నిలిపి జాకి సాయంతో టైరును తీసుకుని పంక్షర్ వేయిం చుకునేందుకు షాపు వద్దకు వెల్లాడు. ఇంతలో హలియ మండలం శ్రీనాధపురం గ్రామానికి చెందిన చింతకాయల కిరణ్(35),జినుకల అఖిల్ ఇరువురు కలిసి శ్రీధనాపురం నుంచి తుర్కపల్లి గ్రామానికి బైక్‌పై వరికోత మిషన్ వద్దకు వెలుతున్న క్రమంలో బాబసాయిగూడేం వద్ద ఆగిఉన్న ట్రాక్టర్ ట్రాలీని బలంగా ఢీకోట్టారు. ఇద్దరికి తలలకు బలంగా గాయాలైనాయి. వీరి ఇద్దరిని ఆటువైపు నుంచి వెలుతున్న చింతకాయల కృష్ణ, అలుగుల సైదులు గమనించి 108కు సమాచారం అందజేసారు. నల్లగొండలోని ఓప్రవేటు ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ కిరణ్ మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున్న అఖిల్ ఆదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇదే రాత్రి 11గంటల సమయంలో గుర్రంపోడ్ మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బల్గూరి శేఖర్ (35)తమ పనులను రోజువారిగా ముగించుకుని మిర్యాలగూడ గ్రామానికి తన స్వంత బైక్‌పై కొప్పోలు గ్రామానికి భయలుదేరాడు మార్గ మద్యలోని బాబసాయిగూడేం వద్ద ఆగి ఉన్న అదే ట్రాలీకి బలంగా శేఖర్ తన బైకును టక్కరించాడు. శేఖర్‌కు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుల బందువులు కిరణ్ తమ్ముడు సంతోష్ ,బల్గూరి శేఖర్ భార్య కవితల పీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధ ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. ఈ రెండు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాక్టర్ డ్రైవర్ సింగం కొండలు నిర్లక్ష్యం వలనే జరిగిందని పోలీసులు తెలిపారు.

# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*



విద్యార్థినిలు ఉన్నత లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూరలోని గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. భోజనం ఎలా ఉందని? ఎలా చదువుకుంటున్నారని? ప్రశ్నించారు. బాగా చదువుకోవాలని చెప్పారు. ఐఐటి అంటే ఏమిటి ? క్రిటికల్ కేర్ యూనిట్? జాకెట్? తదితర పదాలకు స్పెల్లింగ్‌లను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక కాకతీయ సామ్రాజ్యం, ఇతర సామ్రాజ్యాలు, మహాలక్ష్మి దేవత, గురించి అడిగి వారి తెలివితేటలను పరిశీలించారు. ఐఐటీ సాధించేందుకు లెక్కల్లో పర్ఫెక్ట్‌గా ఉండాలన్నారు. ఐఐటి చదివే విద్యార్థులకు నల్గొండలో ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తానని, ఎంత మందికి కోచింగ్ కావాలో పేర్లు ఇవ్వాలని అడిగారు. ఎంతమంది డాక్టర్ కావాలనుకుంటున్నారని ?డాక్టర్ కావాలంటే ఏం చదవాలని ? అడిగారు. నల్గొండలో అండర్ గ్రాడ్యుయేషన్ నీట్ కు ఐదు సంస్థలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని, అంతేకాక ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభించడం జరిగిందని, 40000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ద్వారా రహదారి ప్రమాదాలు, ఇతర సమయాలలో అత్యవసర సమయాల్లో వైద్యం అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇవన్నీ ప్రిపేర్ అయ్యేవారికి బాగా పనికొస్తుందని చెప్పారు. విద్యార్థినిలు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, కలెక్టర్ స్థాయిని మించి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి రాజ్ కుమార్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

### "సన్నబియ్యం"తో లబ్దిదారుని ఇంట్లో

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నిరుపేద లబ్ధిదారుల కుటుంబంతో కలసి సహపంక్తి భోజనం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు, ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రభుత్వం నిర్దేశించిన చార్జికంటే

# అధిక చార్జీలు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు

## జిల్లా మేనేజర్ దుర్గారావు

*నల్గొండ జిల్లా బ్యూరో*



ప్రభుత్వం నిర్దేశించిన చార్జీల కంటే అధిక చార్జీలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు. మీ–సేవ కేంద్రాల నిర్వహకులను హెచ్చరించారు. గురువారం ఆయన నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి నల్గొండ పట్టణంలోని సుమారు 15 మీ–సేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతము రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ, వాటికి మీ–సేవ నిర్వాహకులు తీసుకుంటున్న ఫీజులు తదితర అంశాలను పరిశీలించి ఎవరు అధిక ఫీజులు వసూలు చేయడం లేదని, అక్రమాలకు పాల్పడటం లేదని నిర్ధారించుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ మీ– సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే చార్జీలు తీసుకోవాలని అలా కాదని ఎక్కువ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల డేటాతో పాటు, భవిష్యత్తులో వచ్చే వాటిని కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని కోరారు.

# సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ దే

## ఎమ్మెల్యే జయవీర్

### దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### ఐకెపి పిపిసి సెంటర్లు ఓపెన్



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని కొరివెనిగూడెం గ్రామపం చాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం నిర్మాణ పనులకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరూరు, ఎర్రగడ్డ తండా, కొత్తపల్లి, చల్మారెడ్డి గూడెం, పాలెం, చింతగూడెం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదవా రికి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో అనేక పథకాలు పేద ప్రజలకు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి, పసునూరు కిరణ్ రెడ్డి, దేప తిరుపతి రెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, కాంసాని చంద్రశేఖర్, ఆంగ్గోత్ భగవాన్ నాయక్, పిడి శేఖర్ రెడ్డి, డిపి ఎం.అరుణ్ కుమార్, ఏపిఎం కళావతి, సీసీలు మధ్యల సైదులు, చారి, సాగర్ రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, గుర్రం అమరేందర్ రెడ్డి, మేరెడ్డి వెంకట్ నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, రవి, నరసింహ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# జిల్లాలో నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

*నల్గొండ జిల్లా బ్యూరో*



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్–1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ గురువారం ఒక ప్రకటనల తెలియజేశారు. కావున పోలీసు అధికా రుల ముందస్తు అను మతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించ వలసిందిగా సూచించారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కొత్త తరం పుట్టినరోజు వేడుకలు

## – డాక్టర్ చావా రాజ్ కుమార్





భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష కుమార్తె తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా బోనగిరి పట్టణంలోని గ్రంథాలయంలో అక్కడికి వచ్చు విద్యార్థుల సౌకర్యార్థం చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చావా లింగారావు, సతీమణి అనురాధ చేతుల మీదగా రెండు ఫ్యాన్లు అందజేయడం జరిగింది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థుల అవసరాలను గ్రంథాలయ కార్యదర్శిని అడిగి తెలుసుకుని అక్కడకు వచ్చు వారి సౌకర్యార్థం ఫ్యాన్లు ఇచ్చినందుకు జిల్లా గ్రంథలయ శాఖ చైర్మన్ ఎండి అవైస్ చిస్థి,డాక్టర్‌కి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు నాడు ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలు ఏర్పాటు చేసి నీటి నుండే సమాజం పట్ల తమ బాధ్యతను రేపటి తరానికి తెలియజేస్తున్నందుకు డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతన ప్రమోద్ కుమార్ గారు హాజరయ్యారు. తదనంతరం చిన్నారి ఆకృతి చేతుల మీదుగా జగదేవ్పూర్ చౌరస్తా వద్ద పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి నిత్యం త్రాగునీటి సౌకర్యమును కల్పిస్తు న్నట్లు డాక్టర్ చావా రాజ్ కుమార్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా చలవేంద్రం ఏర్పాటు చేస్తామని, పూర్తి వేసవికాలం అంతా నిత్యం పాదచారుల కోసం శుద్ధమైన త్రాగినీరు గత ఏడు సంవత్సరాలుగా అందిస్తున్నట్లు డాక్టర్ తెలియజేశారు.